ప్రేమజంటను
కలిపేందుకు
ఒక పక్షి
చేసిన త్యాగం?

కె.యస్.ప్రకాశరావు
కథ

# ఎర్ర గులాబీ

ఆ ప్రదేశమంతా తెల్లటి దట్టమైన పొగ సుదులు తిరుగుతూ ఆవరించి ఉంది.

అంతలోనే...

విశ్వాంతరాళా లదిరేట్లంతటి శబ్దం...

పొగ చెల్లాచెదురైంది.

ఎదురుగా...

గరగర మంటూ తలుపాకృతిలోనున్న రెండు కారు మేఘాలు భీకరంగా గర్జిస్తూ పొగను చీల్చుతూ తెరచుకొన్నాయి...

లోపల అంతా చిమ్మచీకటి. అందుండి —

ఒక యువకుడు బందీగా, విషాదవదనంతో బరువుగా అడుగులు వేస్తూ, బయటకు వచ్చాడు.

అతని వెంబడి ఇద్దరు రాజభటులు...

కొరడాల శిక్షతో రక్తసిక్తమైన తన శరీరాన్ని ఆ వెలుగులో పరికించాడు యువకుడు.

ఎన్నాళ్ళైందీ తాను బంధింపబడి?...

పరిసరాలు తిలకించాడు...

'తాను శిక్షార్హుడా?'

నిందితుడా?

తను చేసిన నేరం ఏమిటి?'— ఆలోచిస్తుండగానే భటులతో సహా అదృశ్యమై, మరుక్షణం

నిందు కొలువు మధ్య ప్రత్యక్షమయ్యాడు.

వెంటనే— 'స్ప్రింగ్' ఆకారంలో ఒక మెరుపు తీగ అతని చుట్టూ చెలా అల్లింది.

అంతటా నిశ్శబ్ద తాండవం...

''ఫణిమంతా?''— గర్జించిందో స్వరం..



ఆ గళం మహారాజుది... సురగణాల్లో ప్రముఖమైన యక్షజాతికి రాజు ఆయన.

యక్షజాతికి రాజు ఆయన!

నెమ్మదిగా తలెత్తి చూశాడు యువకుడు

చూపులతోనే తనను భస్మీపటలం చేసేం తటి ఆగ్రహావేశాలతో ఉన్నాడు యక్షరాజు

"రాజద్రోహి! ఇప్పటికైనా నీ మహో సంకల్పం మారినదా? క్షమాభిక్ష కోరెదవా?"

అతని పళ్లు కసిగా పదును నూరుతున్నాయి.

అందుకు యువకుడైన ఆ ఫణిమంతుడు సవినయంగా.

''మహారాజా! నా దృష్టిలో ప్రేమించటం నేరం కాదు. దానికి నేను క్షమాభిక్ష కోరే పని అసలే లేదు. సృష్టిలో తీయనిది ప్రేమ. దానికి జాతి విభేదాలూ, అంతస్థుల అవరోధాలు అతీతాలు. ఈ విషయమై ఇప్పుడే కాదు. ఎప్పటికీ నా మనసూ, నా నిర్ణయం కూడా మారదు. జగన్నాథుడైన శ్రీ మహావిష్ణువే తన అవతారములలో సకల రూపాలలో సతులను వరించి తరించలేదా? ఆ విధముగా అవతార పురుషులే...''

''ఆపు నీ వ్యర్థ వల్లింపులు! ధూర్తుడా! నా అంతఃపుర విశ్వాస సేవకుడివిగా నుంటూ, నా కుమార్తె మయూరిని కపటనాటకంగా వరించి, ఈ రాజ్యవారసత్వాన్ని పొంద ప్రయత్నించే దురాలోచన చేశావ్! అయినప్పటికీ— నీ దుస్సాహసాన్ని ఒప్పుకోజాలక, నీతులు వల్లిస్తున్నావ్... నమ్మకద్రోహం అనేది మానవులకే పరిమితమని భ్రమించాను. కాని, ఆ లక్షణం ఎవరికైనా సంక్రమిస్తుందనే వాస్తవం ఇప్పుడు నీ ద్వారా గ్రహిస్తున్నాను. ఇక నీవు క్షమార్హుడవు కాదు. దీనికి శిక్షగా ఇదే నీకు లోకబహిష్కారం గావిస్తున్నా! కుట్రలకు, కుయుక్తులకు, పుట్టిల్లయిన ఆ భూమండలములోనే, నీ సహజ శక్తులు కోల్పోయి, సామాన్య మానవుడిగా జీవించు పో!''

అని అంటుండగానే యక్షరాజు నేత్ర ద్వయం నుండి మెరుపువంటి రెండు కాంతిరేఖలు వచ్చి, ఫణిమంతుణ్ణి భూమండలానికి నెట్టివేశాయి.

* * *

లోక బహిష్కృతుడైన ఫణిమంతుడు, భూలోకంలో అరణ్యంలో సంచరిస్తూ నిద్రాహారాలు మాని, బికారిగా మారాడు.

యక్షలోకంలో రాజాంతఃపురంలో సేవకుడిగా ఉంటూ, రాకుమారి మయూరిపై పిచ్చిగా ప్రేమను పెంచుకుంటున్న సమయంలో అతని హితులు ఎన్నో హితవులు చేశారు. కాని, అవేమీ అతనికి రుచింపలేదు మయూరి తన ప్రాణమని, ఆమె లేనిదే తన బ్రతుకు వ్యర్థమని తలచేవాడు.

సేవకుడన్న మిషతో, నిరంతరం ఆమె దరిదాపుల లోనే సంచరించేవాడు. ఆమె మాటలు విని మురిసిపోయేవాడు. కాని తన ప్రేమను మాత్రం అవ్యక్తంగానే ఉంచేవాడ

మయూరి కూడా ఫణిమంతుణ్ణి సేవకుడిగా తప్ప అన్యథా భావించేదికాదు. ఇటువంటి పరిస్థితులలో మయూరికి స్వయంవర ఏర్పాట్లు ప్రారంభమయ్యాయి.

ఇక ఆలసిస్తే, అమృతం విషమని తలచిన ఫణిమంతుడు ఒకరోజున ఒంటరిగా నున్న రాకుమారితో ఆమెపై తనకుగల ఘాటు ప్రేమను వ్యక్తపరిచాడు.

కాని, తన అందం, అంతస్థుముందు గడ్డిపోచ సమానుడైన ఆ ఫణిమంతుణ్ణి చూసి మయూరి అసహ్యించుకొంది.


ఈ విషయం తెలుసుకొని, ఆగ్రహోద


గ్రుడ్డైన యక్షరాజు ఫణిమంతుడికి కొరడాల శిక్షవిధించి, మేఘాల చెఱసాల యందు బంధించాడు.

* * *

పిచ్చివాడిగా అరణ్య సంచారం చేస్తోన్న ఫణిమంతుడికి, ఒకరోజున తన చెలికత్తెలతో భూలోక విహారానికొచ్చిన 'మయూరి' కంటబడింది. అమితానందంతో ఆమె వద్దకు వచ్చి, మళ్ళీ తన ప్రేమగోడు విన్పించుకున్నాడు. తనను పెండ్లాడమని పట్టుబట్టాడు.

లోకబహిష్కృతుడైనా మనసు మార్చుకొనని ఫణిమంతుణ్ణి చీదరించుకొని, అతని బారినుండి బైటపడు మార్గమాలోచించుత



రుణంలో అక్కడ ఒక తెల్లగులాబీ మొక్క కన్పించింది మయూరికి. మరుక్షణం ఆమె కో ఆలోచన తట్టింది.

వెంటనే ఫణిమంతునితో— "ఈ మొక్కకు పూచిన తెల్లగులాబీని మాయా మహేంద్ర జాలాలుపయోగించక, ఎర్రగులాబీగా మార్చి, ఎప్పుడు నాకు కానుకగా బహూకరిస్తావో— అప్పుడే నీకు నేను అర్ధాంగినౌతాను"— అని షరతు పెట్టి అక్కడినుండి తప్పించుకొంది.

ఎంతటి అసమంజస కోరిక?

ఎర్ర గులాబీ కానుకగా ఇవ్వాలా?

అసలు అప్పటివరకు సృష్టిలో ఎర్రగులాబీ లేదే?

మాయాజాలంకూడా ప్రయోగించకూడదా?

తనకిది ఎలా సాధ్యమౌతుంది?

ఇటువంటి విషమ పరీక్ష తనకు ఎందుకు పెట్టింది?

'కేవలం తననుండి తప్పించుకోవటానికి మాత్రమే ఈ అసాధ్యమైన కోరిక కోరింది' — అని మరింత వాపోయాడు ఫణిమంతుడు

అయినప్పటికీ, పట్టువిడువక, మయూరి పై ప్రేమతో, ఎర్రగులాబీకోసం రాత్రింబవళ్ళు ఆలోచింపసాగాడు.

రోజులు గడుస్తున్నాయి కాని, ఏ ఆలోచనా స్ఫురించటం లేదు.

మరింత బెంగతో చిక్కి శల్యమైపోయాడు.

* * *

"ఫణిమంతా?"

వీణకొన మీటినట్లు తియ్యని పిలుపు...

ఒక్కసారిగా ఆ పరిసరమంతా సుగంధం వ్యాపించింది.

ఒళ్ళు జలదరించింది మగత నిద్రలోనున్న ఫణిమంతునికి.

ఆ పిలుపు... ఆ పిలుపు ఎవరిది?

అపరిచితం మాత్రం కాదు...

ఆ! అదే... అదే...

కొంచెం సేపు తడబడ్డాడు.

"మ... మ... మయూరీ...?"

బాధగా మూలుగుతూ, భారంగా కళ్ళు తెరిచాడు. ఆశ్చర్యం!

అంతకుమించిన ఆనందంతో ఉక్కిరిబిక్కిరైపోయాడు.

"మయూరీ?"— ఆవేదనగా పిలిచాడు.

అతని గొంతు గాద్గదికమైంది.

కళ్ళు చెమర్చాయి...

పెదవులు తడబడ్డాయి...

బొట్టు బొట్టుగా అశ్రువులు శల్యమైన ఫాలభాగం మీదుగా ముత్యాల్లా దొర్లుతున్నాయి.

"ఫణిమంతా!"— మరోసారి పిలుపు.

మృదువుగా పలుకరించాయి ఆమె చేతులు అతని చెక్కిళ్ళను.

"నీవేనా మయూరీ?... ఇన్నాళ్ళకు నన్ను కరుణించావా? లేక, ఇంకా కష్టసాధించటానికా?"

ఆపైన గొంతు పెగల్లేదు ఫణిమంతుడికి

"అంతమాటనకు ఫణిమంతా! నీ ప్రే

మను కాదని, అగౌరవపరచి, శిక్షితుణ్ణిచేశాము. నన్ను క్షమించు. ఈ స్వయంకృతాపరాధాని కి పరిహారంగా ఈ మయూరి నీ పరమౌత్సుం ది. రా! నీ వాంఛ తీర్చుకొని, విరహవేదనా రహితుడవవ్వు! రా!'— అంటూ ఫణిమంతుణ్ణి తన బాహుబంధీ చేసింది మయూరి.

మయూరి వింత ప్రవర్తన అతనిలో అనుమానం రేకెత్తింపచేసింది.

ఆమె గుణగణాలు అతనికి బాగా తెలుసు

అయితే, ఇప్పుడది భిన్నంగా ఉంది.

ఫణిమంతుడు ఆలోచించాడు.

ఒకప్పుడు అగ్నిదేవుడు అతిథిగా యక్షరాజు వద్దకొచ్చినప్పుడు, మయూరిని చూసి, పుత్రవాత్సల్యంతో ఒక విచిత్రపు ఉంగరాన్ని ఆమెకు బహూకరించాడు. దాని ప్రభావం వలన ఏ దుష్టశక్తులూ ఆమెను కబళించజాలవు.

అది గుర్తువచ్చిన ఫణిమంతుడు వెంటనే మయూరి రెండు చేతి వేళ్ళనూ పరీక్షించాడు.

తనకు కావలసిన సాక్ష్యందొరకక పోవుట వలన, అతని అనుమానం దృఢపడి, దిగ్గున లేచి,

"ఓసీ మోసకత్తె! నమ్మి, నీకు వశమయ్యేంతటి అల్పుడు కాదు ఈ ఫణిమంతుడు. మాయావేషంలో నన్ను వంచింప ప్రయత్నించే నీవెవరు?"— గర్జించాడు.

మరుక్షణం...

మయూరి స్థానంలో మరో స్త్రీ రూపముంది.

"మంజరీ?"— ఆశ్చర్యపోయాడు ఫణిమంతుడు.

# దుకాణం



మరణావస్థలో ఉన్న సేఠ్ రాంలాల్ మంచం దగ్గరే— డబ్బు, ఆస్తిపాస్తుల గురించి ఏమయినా చెప్తాడేమోనని నిలుచున్నారు ముగ్గురు కొడుకులు.

"ఒరేయ్ పెద్దోడా?" మూల్గుతూ పిలిచాడు సేఠ్.

"ఏవిటి నాన్నా" వెంటనే పలికాడు పెద్దోడు.

"శంకర్ ఎక్కడరా?"

"ఇక్కడే ఉన్నాను నాన్నా" వినయంగా అన్నాడు రెండోవాడు.

"క్రిష్టుడూ"

"మీ కాళ్ళ దగ్గరే ఉన్నాను నాన్నా" జవాబిచ్చాడు చిన్నోడు.

"అబ్బబ్బబ్బ! అందరూ ఇక్కడే ఉండిపోతే దుకాణంలో ఎవరున్నారా?" విసుక్కున్నాడు సేఠ్.

—యం.రవీంద్రనాథ్ (నిజామాబాద్)

''ఔను నేనే! వరించివచ్చిన నన్ను విడనాడి, ఆ మయూరిని ఆశించావు. ఫలితం అనుభవిస్తున్నావు. ఫణిమంతా! నేను నీకేం అపకారం చేశాను? నాపై నీకేలంత విరక్తి? వలచివచ్చాననా ఆ చులకన? దానికుం డి నాకు లేని లోపమేటి?''

''మంజరీ! ఈ విషయమై లోగడ పలు మార్లు నీకు నా ఉద్దేశం చెప్పాను. అయిన నూ, నీ ధోరణి మారలేదు. మయూరి నా ప్రాణం! ఆమెకోసం ఎన్ని కష్టాలైనా చిరున వ్వుతో భరిస్తాను. ఎంతటి సాహసానికైనా వెనుదీయను. ఆమెకు అంకితమైన నేను నీపట్ల మరలలేను. కాబట్టి నీ మనసు మార్చుకో! ఇంకెప్పుడూ నాజోలికిరాకు. వెళ్లిపో!''

''చూస్తాను ఇప్పటివరకూ నా ప్రేమ సఫలం కోసం ప్రయత్నించాను, కానీ నీ ప్రేమ విఫలమైనా నన్ను నిరాదరించావు.

నా ఆఖరి ప్రయత్నం కూడా విఫలమైం ది. గుడ్డిగా నిన్ను వరించినందుకు, అవమా నించి, నా మనసులో అంధకారం సృష్టించా వు! ఫలితంగా— అంధుడవై మరింత దుర్భర జీవనం సాగించు''— అంటూ చేయి చాపి రెండు వేళ్ల అతనివైపు చూపింది.

వాటి నుండి రెండు అగ్నిజ్వాలలు వచ్చి ఫణిమంతుని రెండునేత్రాలూ తాకాయి.

మరుక్షణం...

ఆ ప్రాంతమంతా ఫణిమంతుడి ఆర్తనా దం ప్రతిధ్వనించింది.

ఫణిమంతుణ్ణి చూస్తూ — కసిగా విరగబడి నవ్వుకుంటూ— వెనుతిరిగి వేగం గా నాలుగడుగులు వేసి— మాయమైంది మంజరి!

ఫణిమంతుడి పరిస్థితి అత్యంత దీనావస్థ కు చేరుకుంది. శక్తినంతా కూడదీసుకుని, తడుముకుంటూ పుట్టలు, గుట్టలు ప్రాకుకుం టూ, లేస్తూ, ఏడుస్తూ, ''మయూరీ— మయూరీ''— అని ఎలుగెత్తి రోదిస్తూ అగమ్య ప్రయాణం చేస్తున్నాడు.

అనుక్షణం, ఆ అరణ్యం అణువణువునా అతని రోదన ప్రతిధ్వనిస్తోంది.

కొంతకాలంగా ఆ అడవినందే నివసిస్తో న్న 'గుప్పెదు' ఆకృతిలో గల ''కిన్నెర''అను ఒక విచిత్రమైన పక్షి ఫణిమంతుని ప్రవర్తన ను గమనించి, మానవ భాషలో అతనిని విచారించింది. అతని ప్రేమ వృత్తాంతాన్ని అంతా ఆలకించి, బాధపడింది. అటువంటి ప్రేమ మూర్తికి, సత్‌శీలుడికి సహాయంచేస్తే , తన జన్మ ధన్యతనొందుతుందని భావించి, కరుణతో, సృష్టివిరుద్ధమైన ఈ సమస్యకు పరిష్కారం చూపవలసిందిగా ప్రకృతి భూ మాతలను ప్రార్థించింది.

ఆ ప్రార్థనకు ప్రసన్నులైన ప్రకృతి, భూమాతలు 'ఎర్రగులాబీ' ఆవిర్భావానికి ఒక మార్గంచెప్పి, దాని సఫలీకృతానికి ప్రాణసంకటమైన ఒక నియమం చెప్పి అంతర్ధానమయ్యారు.

ఎర్రగులాబీ ఆవిర్భావానికి ఒక ప్రాణి ఆత్మత్యాగం చెయ్యాలి!

'బలిదానం ద్వారా రెండు విభిన్న జీవితాల్ని సుఖప్రదం చేయొచ్చు! నిరుపయోగమైన ఈ జన్మ ద్వారా తాను సాధించేది ఏదీలేదు''.

ఆలోచించింది కిన్నెర!

దాని మనసు త్యాగాన్నే కోరింది.

దేవతల ఉపదేశానుసారం, ఒక నిండు పున్నమి అర్ధరాత్రివేళ, కిన్నెర ఒక తెల్లగులాబీ మొక్కవద్ద కొచ్చి మూడుసార్లు, దానిచుట్టూ ప్రదక్షిణచేసి, ప్రకృతి భూమాతలను ధ్యానించి, ఆ మొక్క కాండమునకున్న ముల్లు తన గుండెలోకి చొచ్చుకుపోయేలా తనకు తానుగా ఆ మొక్కను తనరెక్కలతో గట్టిగా హత్తుకొంది.

''అమ్మా!''...

ఒక్కసారిగా విలవిల లాడిపోయిందా బాధకు.

కళ్లు చీకట్లు క్రమ్మాయి...

గొంతు తడారిపోయింది...

ఊపిరి అందకుండా ఉంది.

అయినప్పటికీ, మరింత దగ్గరగా, గట్టిగా మొక్కను హత్తుకొంది.

''భ...గ...వా...న్...'' బాధగా మూల్గింది కిన్నెర!

ఆ విధంగా గాయమైన తన గుండె నుండి మొక్క మీదుగా దాని మొదలుకు రక్తం ప్రసవిస్తుండగా, ఆ మొక్కను అలాగే హత్తుకొని ఉంటూ, ఆ బాధను దిగమింగుతూ, తెల్లవార్లూ మధురంగా గానాలాపన చేయసాగింది.

దాని గుండె నుండి రక్తం ధారలా ప్రసవిస్తోంది.

తనువులో అణువణువూ బాధతో వణుకుతోంది...

గొంతులో జీర...

పాటలో అపస్వరాలు...

క్రమేణా ఓపిక క్షీణించింది...

శ్వాస కష్టమౌతోంది...




## ఇల్లాలి ధైర్యం

సమయస్ఫూర్తి ఉంటే ఎలాటి అపాయం మంచైనా తప్పించుకోవచ్చునని నిరూపించింది ఓ ఇల్లాలు! బెంగుళూర్ లోని కోలార్ టౌన్‌కు చెందిన ఆ ఇల్లాలు ఆరోజు ఇంట్లో ఒంటరిగా ఉంది. అదే అదనుకొని ఇద్దరు దొంగలు అదే పనిగా తలుపుకొట్టడం మొదలు పెట్టారు. ఆమెకు మొండి ధైర్యం వచ్చింది. గబగబ ఇంట్లో ఉన్న కారం డబ్బాను బక్కెట్టు నీళ్ళలో కలిపేసింది! దొంగల బలానికి తలుపులు తెర్చుకొన్నాయి. ఆలస్యం చెయ్యకుండా కారం నీటిని వారి కళ్ళలోకి చల్లింది. తర్వాత ఏమయిందో... ఊహించుకోవటం తేలికే కదా!

రెక్కల పట్టు సడలుతోంది... చివరికి, తానేం చేస్తోందో తెలియని అపస్మారక స్థితికి వచ్చేసింది.

తెల్లవారుఝాము అయింది...

దాని గొంతు మూగబోయింది!

కిన్నెర మెడవాల్చింది!

సూర్యకిరణాలు గులాబీ మొక్కను తాకాయి...

తక్షణం నూతన సృష్టి జరిగింది.

భువిపై ప్రప్రథమంగా ఎర్రగులాబీ పుష్పించింది.

ఈ అసాధారణ సృష్టితో ఫణిమంతుడి అభీష్టం నెరవేరక తప్పదని భావించిన మంజరి, ఈర్ష్యా పరురాలై, పగతో కిన్నెర ప్రాణత్యాగ ఫలితమైన ఆ ఎర్రగులాబీని తస్కరించి ఆకాశంలోకి ఎగిరిపోసాగింది.

ఇదంతా గమనిస్తూనే ఉన్న శక్తి స్వరూపిణి అయిన ప్రకృతిమాత కోపోద్రిక్తురాలై, తన పొడవాటి చేతిని చాచి, ఆ మంజరిని పట్టుకొని, ఎర్రగులాబీని స్వాధీనపరచుకొని, యథాస్థానాన్నుంచి, కుయుక్తురాలైన మంజరిని అశక్తురాలిగాచేసి, విశ్వంలోకి విసరివైచింది

ఎవరో తట్టినట్లు ఉలిక్కిపడి లేచాడు ఫణిమంతుడు. మంజరి వినాశనంతో అతనికి అంధత్వం పోయింది. ప్రకృతి దేవతల ఆశీర్వాదంతో పూర్వపుశక్తులు వచ్చాయి. ఆశ్చర్యంతో కళ్లు నలుపుకొని, తనను పరీక్షించుకొని, ఎదురుగానున్న మొక్కకు ఎర్రగులాబీని, ఆ మొక్కక్రింద రక్తపు మడుగులో ఉన్న నిర్జీవ కిన్నెరను చూసి, సర్వం గ్రహించి, చెమర్చిన కళ్లతో కృతజ్ఞతగా చేతులు జోడించాడు.

అంతలో— మెరుపు కాంతిలో ఒక దేవతాస్త్రీ అచ్చట ప్రత్యక్షమైంది. ఆమె మాటలు...అలలు అలలుగా విన్పిస్తూ... ప్రతిధ్వనిస్తున్నాయ్ ...

"ఫణిమంతా! నేను గంధర్వకన్యను. గర్వాంధురాలినై ఒక ముని దంపతులను వేర్పరచిన కారణంగా శాపగ్రస్తురాలిగా ఈ విచిత్ర పక్షి రూపం దాల్చాను. నీ ప్రేమ ఫలించుటకు ఈ విధముగా ప్రాణత్యాగం చేసి, సహకరించటం ద్వారా శాపవిముక్తురాలనయ్యాను. నీ ప్రియురాలు కోరిన విధంగా ఈ ఎర్రగులాబీ ద్వారా మీరు దంపతులు కాగలరు. అలాగే, ఇకపై భూమిపై ఎర్రగులాబీలు కూడా పుష్పిస్తూ... సకల విధ పుష్పాలకు మకుటంగా విలువగలవు. శుభమస్తు!!!"—

అని ఆశీర్వదించి, అదృశ్యమైంది.

ఎర్రగులాబీని చూసిన మయూరి, అత్యంత ఆనందభరితురాలై, ఫణిమంతుణ్ణి అభినందించి, అతనిని నిజమైన ప్రేమికునిగా గుర్తించి, ప్రేమకు అంతస్థులు అవరోధాలు కాకూడదని భావించి అతని మెడలో కళ్యాణ మాల వేసింది.

* * *